بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 12 Sept 2025 (Telugu)

# హిజ్రీ 8వ సం॥లో సంభవించిన పలు ఘజ్వాలు, సరాయాల (యుద్ధాల) నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 12.09.2025 తేదీన – హదీఖతుల్ మహ్దీ, (వార్షిక బహిరంగల సభల ప్రాంగణం) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ. أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ.
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

**హునైన్ యుద్ధం** గురించి ప్రస్తావన జరుగుతుండెను. దీని మరిన్ని వివరాలు ఇట్లు గలవు. హునైన్ యుద్ధంలో కూడా అల్లాహ్ తఆలా తరపున దేవదూతలతో పోల్చబడిన సైన్యాలు అవతరించినట్లు ప్రస్తావన లభిస్తుంది. ఈ యుద్ధంలో దేవదూతల అవతరణ గురించి పవిత్ర ఖుర్ఆన్ విశ్లేకులు మరియు చరిత్రకారులు వివిధ రకాలుగా చర్చించారు. దేవదూతలు యుద్ధంలో ఆచరణాత్మకంగా అవతరించినట్లు నమ్మకమైన కథనం ద్వారా రుజువగుతుంది. కానీ సహాయం కొరకు ఒక్క దేవదూత అవతరించినా సరిపోయినప్పుడు వేలాది దేవదూతలు ఎందుకు అవతరించారనే సందేహం ఇచట కలుగుతుంది. ఇమామ్ ఇబ్నె కసీర్ రహిమహుల్లాహు ఇట్లు పేర్కొన్నారు. అల్లాహ్ తఆలా తరపున దేవదూతల అవతరణ వాస్తవానికి ముస్లింలకు ఒక శుభవార్తగా సమాచారం అందించబడెను. లేనిచో అల్లాహ్ తఆలా దేవదూతలను పంపకుండానే శత్రువులకు వ్యతిరేకంగా ముస్లింలకు సహాయం చేయవచ్చును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం కూడా ఈ విషయాన్ని ఉపదేశించారు. పవిత్ర ఖుర్ఆన్‌లో దేవదూతల సహాయ శుభవార్త సంఘటన ప్రస్తావించబడెను. తద్వారా విశ్వాసుల హృదయాలు సంతృప్తి చెందుటకు, యుద్ధంలో వారికి ఎలాంటి భయం కలుగకూడదని దీని ఉద్దేశమై ఉండెను. కావున పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా విశ్వాసులతో వాగ్దానం చేశాడు, ఐదు వేల దేవదూతలు వారి సహాయానికి అవతరిస్తారని వారికి శుభవార్త అందించాడు. వారికి శుభవార్త కలగడం కొరకు ఈ సంఖ్యను ఎక్కువ చేసి చూపడం జరిగింది.

శత్రువుల ఓటమి, పలాయనం గురించి ఇంతకు ముందు కొన్ని వివరాలు ప్రస్తావించబడినవి. బనూ హవాజిన్ అనేది అరబ్‌లోనే అత్యంత శక్తివంతమైన తెగలలో ఒకటి. నేటి వరకు ముహమ్మద్ (సల్లల్లాహు లైహి వసల్లం) యుద్ధ వీరులైన తెగతో పోటీ పడలేదని, మాతో పోటీ పడినప్పుడు యుద్ధం అంటే ఏమిటో మేము చూపిస్తామని వారు సవాలు విసురుతుండిరి. అటువంటి వారు కొంచెం

సమయంలోనే పరాజితులై పారిపోయారు, తమ భార్యా పిల్లలు, ధనం, పశువుల గురించి వారకెలాంటి పట్టింపు లేకుండెను. హవాజిన్ పారిపోయినను సఖీఫ్ అను తెగలోని యుద్ధ వీరులు నిలకడగా, ఎంతో ధైర్యంతో పోరాడుతుండిరి. తుదకు వారి డెబ్బై మంది హతమైనారు. వారి పతాకాన్ని పట్టుకున్న చిట్ట చివరి నాయకుడు ఉస్మాన్ బిన్ అబ్దుల్లాహ్ కూడా హత్యకు గురైనప్పుడు సఖీఫ్ కూడా పారిపోయిరి.

ఈ యుద్ధంలో నలుగురు అనుచరులు (రజి) అమరులైనారు. వీరి పేర్లు ఇట్లు గలవు. హ(జ్రత్ ఉమ్మె ఐమన్ రజియల్లాహు అన్హా కుమారుడు ఐమన్ అబ్దుల్లాహ్ (రజి), సురాఖా బిన్ హారిస్ (రజి), యజీద్ బిన్ జమ్అ (రజి) మరియు నాలుగవ వ్యక్తి హ(జ్రత్ అబూఆమిర్ (రజి). ఒక హదీస్ కథకుడు ఇట్లు ఉల్లేఖించెను. అవిశ్వాసులు పరాజితులై పారిపోయినప్పుడు ముస్లింలు తమ తమ గుడారాలకు వెళ్లిపోయారు, అప్పుడు నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రజల్లో నడుస్తుండగా చూశాను. నన్ను ఎవరైనా ఖాలిద్ బిన్ వలీద్ వద్దకు చేర్చుగలరా? అని అడుగుతుండిరి. వారి వద్దకు చేరుకున్నప్పుడు ఖాలిద్ కజావె (ఒంటె పల్లకి) కు ఒరిగి కూర్చొని ఉండిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్ద కూర్చొని, వారి గాయాన్ని చూసి తమ నోటి లాలాజలాన్ని పెట్టిరి. తద్వారా వారికి స్వస్థత కలిగెను. ఇంకా హ(జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔఫీ, హ(జ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి), హ(జ్రత్ ఉమర్ (రజి), హ(జ్రత్ ఉస్మాన్ (రజి) మరియు హ(జ్రత్ అలీ (రజి) కూడా గాయపడిరి.

ఆరంభంలో కొందరు ముస్లింలు రణరంగం నుండి పారిపోయినప్పుడు, వారిలోని కొందరు మక్కా చేరుకొని ముస్లింలు ఓటమి చెందారని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నఊజూబిల్లాహ్ హతమైనారని అక్కడ చెప్పిరి. ఈ వార్తతో తమ హృదయాలలో ఆగ్రహం కలిగి ఉన్న మక్కాలోని దాంబికులు చాలా ఆనంద పడి ఇట్లనసాగిరి. ఇక అరబ్బులు తమ తాతముత్తాతల ధర్మం వైపు తిరిగి వస్తారు. ఇంకా కొంచెం సమయం గడవక ముందే ముస్లింలు విజయం సాధించారు, బనూహవాజిన్ అతి ఘోరంగా ఓటమికి గురై పారిపోయారనే శుభవార్త హునైన్ నుండి వచ్చెను.

మక్కా విజయం గురించి ప్రస్తావించక ముందు ఖుత్బాలో **సరయ్య ఇజమ్** వివరాల గురించి ఇట్లు ప్రస్తావించబడెను. అస్సలాము అలైకుమ్ అంటూ వెళ్తున్న ఒక వ్యక్తిని ముహల్లిమ్ బిన్ జసామా పేరు గల ఒక అనుచరుడు హత్య చేసెను. ఈ సంఘటన గురించి మరికొన్ని వివరాలు కూడా లభిస్తాయి. అవి ఇట్లు గలవు. హునైన్ యుద్ధం తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ యుద్ధం కొరకు బయలు దేరుతున్నప్పుడు ఒక రోజు జుహ్ర్ నమాజ్ తర్వాత హతుడైన ఆమిర్ బిన్ అజ్బత్ అష్జయీ ప్రాణ నష్టం గురించి ఉయైనా బిన్ హిస్న్ అడిగిరి. ముహల్లిమ్ బిన్ జసామాను రక్షించదలచిన అఖ్రఅ బిన్ హాబిస్ అదే రోజులలో వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో వాదించడం మొదలు పెట్టెను. చర్చల తర్వాత ప్రాణ నష్టాన్ని స్వీకరించుటకు ఉయైనాను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒప్పించిరి. ప్రాణ నష్టం (దియ్యత్) తీర్మానం జరిగిన తర్వాత ముహల్లిమ్ లేచి మహా ప్రవక్త మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమీపాన వచ్చి కూర్చొనెను. అతడు కన్నీరు కారుస్తుండెను. ఏ

విషయమైతే మీకు తెలిసినదో దాని గురించి నేను అల్లాహ్ తఆలా ఆస్థానంలో పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నాను. నేను క్షమించబడుటకు మీరు దుఆ చేయండి. నీ పేరు ఏమిటి? అని వారు స.అ.స. ప్రశ్నించిరి. ముహల్లిమ్ బిన్ జసామా అని అతడు సమాధానమిచ్చెను. వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నువ్వు ఇస్లాం ఆరంభంలోనే అతణ్ణి హత్య చేశావా! అనంతరం గట్టిగా ఇట్లనిరి. ఓ అల్లాహ్ ముహల్లిమ్‌ను క్షమించకు! ఈ వ్యాక్యాని ప్రజలందరు వినిరి. అతడు రెండవసారి ఇట్లనెను. ఓ దైవ ప్రవక్త స.అ.స. నేను క్షమాపణ కోరుతున్నాను. మీరు సల్లం కూడా నా కొరకు క్షమాపణ కోరండి. వారు స.అ.స. మరల ప్రజలు వినే విధంగా గట్టిగా ఇట్లనిరి. ఓ అల్లాహ్! ముహల్లిమ్ బిన్ జసామాను క్షమించకు. అతడు మూడవసారి అలాగే చెప్పగా వారు స.అ.స. కూడా మూడవసారి అలాగే చెప్పిరి. అనంతరం నా ముందటి నుండి వెళ్లిపొమ్మని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిరి. ఇబ్నె ఇస్‌హాక్ (రహ్మ) గారి ఒక కథనం ప్రకారం దాని తర్వాత అతని క్షమాపణ కొరకు కూడా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేశారని అతని జాతి ప్రజలు చెప్తుంటారు.

**సరయ్యు ఔతాస్** వివరాలు ఇట్లు గలవు. బనూ హవాజిన్ తమ భార్యా, ప్లిలలు, మొత్తం ధనం, పశువులను తీసుకొని దాడి చేసి ఉండిరి. కానీ ఇప్పుడు వారు స్వయంగా పారిపోయారు. కావున ఇవన్ని యుద్ధ సంపదగా ముస్లింలకు లభించెను. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సైన్యాన్ని హజ్రత్ అబూ ఆమిర్ అష్అరీ (రజి) నాయకత్వంలో వారిని వెంబడించుటకు ఔతాస్ వైపు పంపిరి. ఈ సైన్యంలో అబూ మూసా అష్అరీ (రజి) మరియు సల్మ బిన్ అక్వ (రజి) కూడా పాల్గొనిరి. హజ్రత్ అబూ ఆమిర్ (రజి) శత్రువును ఒంటరి పోరాటానికి అహ్వానించిరి. అక్కడ శత్రువుల పది మంది సోదరులుండిరి. వారు సాటిలేని యుద్ధ ప్రతిభలకు పేరు ప్రఖ్యాతలు పొంది ఉండిరి. ఈ పది మంది సోదరులు ఒంటరి పోరాటానికి ముందుకు వచ్చిరి. వారిలోని ప్రతి ఒక్కరికి అబూ ఆమిర్ (రజి) ఇస్లాం సందేశాన్ని అందించిరి. కానీ వారు పోటీ పడడానికే మొగ్గు చూపిరి. ఇలా వారు హత్యకు గురైరి. అనగా ఒకరి తర్వాత వరుసగా తొమ్మిది మంది సోదరులు హత్యకు గురైరి. పదవ సోదరుడు తర్వాత ఇస్లాం స్వీకరించెను. చాలా మంచి ముస్లింగా అతడు రుజువయ్యెనని చెప్పుకుంటారు. సారాంశమేమనగా హజ్రత్ అబూ ఆమిర్ (రజి) ఇదే విధంగా వీరోచితంగా పోరాడుతుండిరి. ఇంతలోనే ఒక బాణం వచ్చి వారి యదకు తగిలెను. మరొకటి మోకాలికి తగిలెను. గాయం తీవ్రమైనందున వారు ప్రణాలు కోల్పోయిరి. అబూమూసా అష్అరీ (రజి) ఆయా ప్రజలతో యుద్ధం కొనసాగించగా శత్రువులు ఓటమికి గురై అక్కడి నుండి పారిపోయిరి.

ఇలాగే **సరయ్యు బిన్ తుఫైల్ బిన్ అమ్ర్ దౌసీ (రజి)** ప్రస్తావన గలదు. ఇది హిజ్రీ 8వ సం॥ షవ్వాల్ నెలలో జరిగింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హునైన్ నుండి తాయిఫ్ వైపు బయలు దేరుతున్నప్పుడు తుఫైల్ దౌసీ (రజి)ని **జుల్ కఫ్పైన్** పేరు గల విగ్రహాన్ని ధ్వంసం చేయుటకు వారు స.అ.స. పంపారు. మహా ప్రవక్త స.అ.స. వారికిట్లు ఉపదేశాలు చేసిరి. ఇస్లాంను మంచిగా

వ్యాపింప జేయండి. అనగా శాంతి భద్రతలను రక్షించండి, ప్రజలకు ఆహారం అందించండి, ఒక సత్యస్వభావికుడు తమ కుటుంబ సభ్యులతో సిగ్గుపడినట్లే అల్లాహ్ తఆలాతో సిగ్గు పడవలెను. ఏదేని తప్పు లేదా పాపం జరిగినప్పుడు వెంటనే పుణ్యం చేస్తుండుము. ఎందుకనగా పుణ్యాలు పాపాలను అంతం చేస్తాయి. ఇంకా వారు స.అ.స. ఇట్లనిరి. తమ జాతి ప్రజలను తమ వెంట తీసుకొమ్మును, ఈ పని ముగించుకున్న తర్వాత తిరిగి తాయిఫ్‌కు చేరుకొనుము. కావున వారు (రజి) తమ జాతిలోని నాలుగు వందల మందిని తమ వెంట తీసుకొని, కలపతో చేసి ఉన్న ఆ విగ్రహాన్ని దహనం చేశారు.

**తాయిఫ్ యుద్ధం** అనేది కూడా హిజ్రీ 8వ సం॥ షవ్వాలక్ష నెలలోనే జరిగింది. తాయిఫ్ అనేది చాలా గట్టి ప్రాంతం. వారు స.అ.స. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) నాయకత్వంలో ఒక వెయ్యి మంది సైనికులను ముందస్తు సైన్యంగా ముందుకు పంపారు. వారు (రజి) అక్కడికి చేరుకొని తాయిఫ్ ప్రజలతో చర్చలు మొదలు పెట్టారు. కానీ వారు అంగీకరించలేదు. దాని తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా తాయిఫ్ వైపు బయలు దేరారు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆరంభంలో తాయిఫ్‌కు చాలా సమీపాన ఒక మైదానంలో విడిది చేశారు. సైన్యం ఇంకా సరిగ్గా గుడారాలు వేసుకోకముందే కోటల నుండి విల్లుకారులు తీవ్రంగా బాణాలు విసరడం మొదలు పెట్టగా ముస్లింలు గాయాల పాలైరి. ఈ చుట్టుముట్టడి సమయంలో బాణాలు, రాళ్లు విసురుకొనిరి. ఇదే సమయంలో ఒకసారి తాయిఫ్ జ్రల ద్రాక్ష తోటలను కోసివేయాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. నా దృష్టిలో భయపెట్టుటకు ఉపయోగించిన ఇది చివరి ఉపాయం కావచ్చును. ఎందుకనగా తర్వాత ఈ ఆదేశం ఎత్తివేయబడెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు (రజి) సుమారు పదిహేను రోజులు లేదా అంతకంటే ఎక్కువ తాయిఫ్ ప్రజలతో యుద్ధం చేయుటలో నిమగ్నమై ఉండిరి. హునైన్ తెగ పరాజయం వలన వారు ఎంతగా భయభ్రాంతులకు గురై ఉండిరనగా వారు కోటల లోపలి నుండే యుద్ధం చేశారు, బయటికి రానే రాలేదు.

ముగింపులో హుజూరె అన్వర్ ఇద్దరు మృతులు అనగా గౌరవనీయులైన డాక్టర్ సయ్యద్ షహాబ్ అహ్మద్ గారు (వీరు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ సయ్యద్ ఇరాదత్ హుసేన్ (రజి) ఆఫ్ బిహార్ రాష్ట్రం గారి కుమార్తె కూతురు) మరియు గౌ॥ ముబారక్ ఖోఖర్ లాహోర్ నివాసుల సద్గుణాలను ప్రస్తావించి, వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి, ఇరువురి క్షమాపణ కొరకు ప్రార్థన చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ